ఆదివారం అనుబంధం: నెల వినోదాలకు పై విజిట్స్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కడప fb.com/vaartha

Published from Kadapa, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-11-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 274 పేజీలు: 10+4 వెల: 6.50


హెజ్బుల్లాపై ఇజ్రాయెల్ దాడి: 70 శాతం డ్రోన్లు ధ్వంసం

5లో

మహారాష్ట్రలో శతాధిక వృద్ధ ఓటర్లు 47వేలు పైనే

# 'గ్రీన్ ఎనర్జీ'కి ప్రాధాన్యం

## సౌర, పవన విద్యుత్, ఇతర పునరుత్పాదక విద్యుత్ యూనిట్ల ఏర్పాటు

## ఎలక్ట్రోలైజర్ యూనిట్లకు 25 శాతం పెట్టుబడి రాయితీ

## తొలుత పదిగ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్లకు ప్రోత్సాహకాలు: సిఎం చంద్రబాబు



**విజయవాడ, నవంబరు1 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఇంధన ఉత్పత్తిపై ప్రత్యేక కార్యచరణ,గ్రీన్ ఎనర్జీపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.దేశంలోని ఇతర రాష్ట్రాలకు సైతం విద్యుత్తును అందించే దిశలో కార్యచరణ చేపట్టామన్నారు. ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు విద్యుత్తు ఉత్పాదకంశాలకు సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. సౌర, పవన విద్యుత్‌తో పాటు ఇతర పునరుత్పాదక విద్యుత్ యూనిట్‌ల ఏర్పాటు కోసం రెన్యువబుల్ ఎకనమిక్ జోన్‌లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.వీటితో పాటు తయారీ రంగ జోన్‌లను కూడా ఏర్పాటు చేసేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. పునరుత్పాదక ఇంధన వనరుల కార్పొరేషన్ ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ ద్వారా ఆర్‌ఈజెడ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. భవిష్యత్ ఇంధనంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దృష్టి పెట్టాలని నూతన విధానంలో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌తో కలిసి ప్రాజెక్టులు చేపట్టాలని భావిస్తోంది. ఎలక్ట్రోలైజర్ యూనిట్ల ఏర్పాటు, వాటి సామర్థ్యం పెంపు ద్వారా గ్రీన్ హైడ్రోజన్ తక్కువ ధరకే ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టనున్నారు. గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుల ఏర్పాటులో కీలకమైన ఎలక్ట్రోలైజర్ల ఏర్పాటుకు 25 శాతం పెట్టుబడిరాయితీ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. హైడ్రోజన్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేసిన డెవలపర్‌కు మెగావాట్‌కు కోటి చొప్పున ఐదేళ్లలో ప్రోత్సాహకం చెల్లిస్తామని స్పష్టం చేసింది. 1.5 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ముందుగా ఏర్పాటు చేసే 10గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్లకు ప్రోత్సహకాలు ఇస్తామని వెల్లడించింది. పోర్టుల వద్ద ఏర్పాటు చేసే గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లకు ఎకరా లక్ష చొప్పున లీజుకు ఇవ్వనున్నట్టు పాలసీలో పేర్కొంది. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లకు కేంద్రం అందించే ఆర్థిక సహకారంలో 25 శాతం రాష్ట్రం కూడా భరిస్తుందని వెల్లడించింది. క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా వ్యర్థాల ద్వారా విద్యుత్ ప్లాంట్లకూ సహకారం అందిస్తామని స్పష్టం చేసింది. బయో ఇంధనాల ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుకు ప్రోత్సాహం అందించనున్నట్లు వెల్లడించింది. వీటన్నిటి నుంచి ఏపీ డిస్కమ్‌లు విద్యుత్‌ను కొనుగోలు చేయనున్నట్టు నూతనవిధానంలో ప్రభుత్వం పేర్కొంది. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా ఇంధన శాఖ గ్రీన్ హైడ్రోజన్ సహా వివిధ ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు ప్రోత్సాహకాలు ఇస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.పునరుత్పాదక విద్యుత్‌ప్లాంట్ల కోసం రాష్ట్రంలో >>2

శ్రీకాకుళం జిల్లాలో ఎయిర్‌పోర్టు: దీపం-2 పథకం ప్రారంభోత్సవంలో సిఎం చంద్రబాబు



ఈదుపురంలో 'దీపం' పథకాన్ని ప్రారంభించి, ఓ మహిళ ఇంటిలో స్వయంగా టీ కలిపిన సిఎం చంద్రబాబు

# డ్వాక్రా సభ్యుల్లో ఇంటికో పారిశ్రామికవేత్త

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), నవంబరు 1 ప్రభాతవార్త:** వచ్చే ఏడాది నుంచి ముందుస్తుగా డబ్బులు చెల్లించకుండానే దీపం-2 పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలెండర్ పంపిణీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఈదుపురం గ్రామంలో సూపర్ సిక్స్ అమలులో భాగంగా మొదటి విడత ఉచిత గ్యాస్ సిలెండర్ పంపిణీ పథకాన్ని దీపం-2 పేరుతో ప్రారంభించారు. ఈదుపురంనకు చెందిన అంబటి శాంతమ్మ ఇంటికివెళ్లి గ్యాస్‌సిలెండర్ అందజేసి స్వయంగా టీ తయారుచేసి అందిం >>2



శుక్రవారం ఐయస్ జగన్నాధపురంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్

వారికి యుద్ధం కావాలంటే యుద్ధం చేస్తా

రూ.4.5 కోట్లతో లక్ష్మీనారసింహక్షేత్రం అభివృద్ధి

మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం

డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

# అక్రమార్కులపై ఇక కొరడా

**ద్వారకా తిరుమల, నవంబరు 1,ప్రభాతవార్త:** ఐఎస్ జగన్నాధపురంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర స్వరంతో అక్రమార్కులపై ఉరుము ఉరుమారు, తొక్కినార తీస్తానని హెచ్చరించారు.వారికి యుద్ధం కావాలంటే యుద్ధం చేస్తాం గొడవ కావాలంటే కావల్సినంత ఇస్తా నాకు సహనం పోయింది.ఆడ బిడ్డలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం నోటికొచ్చినట్టు మాట్లాడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్వారాక తిరుమల మండలం ఐఎస్ జగన్నాధపురంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. 2009లో నేను ఈ ఆలయానికి వచ్చాను.అప్పుడు చిమ్మచీకటి స్వామి ఆశీస్సులతో వెలిగిన దీపం ఎన్డీఏ ప్రభుత్వానికి కూడా ఎంతో తోడ్పడింది.తాను చేసిన పోరాటం మానవ హక్కుల కోసం చేసిన ధర్మపోరాటం అన్నారు. రాష్ట్రంలో రానున్న 5 ఏళ్ళలో 13వేల 425 కోట్ల రూపాయలతో 1.08 కోట్ల మంది మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్నారు.మహిళల సంక్షేమం,భద్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.డిజిటల్ ప్రైవసీ యాక్ట్‌తో కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సనాతన ధర్మం పరిరక్షణకు జనసేన నరసింహ వారాహి గణం ఏర్పాటు చేస్తామన్నారు. సనాతన ధర్మ పరిరక్షణను అడ్డుకునే వారిని ఉపేక్షించేది లేదు.రూ.4.5 కోట్లతో లక్ష్మీ నరసింహ క్షేత్రం అభివృద్ధి, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి నిమిత్తం ముఖమండలం, గాలి గోపురం కోసం ఎండోమెంట్ డిపార్టుమెంట్ నుంచి రెండున్నర కోట్లు ఆలయ అభివృద్ధిపై కేటాయించడం జరిగిందని తెలియజేసారు. ప్రధాన మండపం నుండి అలాగే రక్షణ ద్వారం కోసం జారిపోకుండా ఉండటానికి 2 కోట్లతో నిర్మిస్తామని తెలియజేశారు. అలాగే ఇది చాలా శక్తివంతమైన ఆలయం అని రాష్ట్రం గొప్ప చరిత్ర కలిగినటువంటి దేవాలయమని నేను కాకుండా ఈ ఆలయం యొక్క విశిష్టత రాష్ట్రం, దేశ నలుమూలల నుంచి అనేక మంది భక్తులు తెలుసుకొని ఇక్కడకు వచ్చి లక్ష్మీనరసింహాస్వామినిదర్శించుకోవాలనిఈ దేవాలయ >>2

# మిథున్ రెడ్డికి స్టేషన్ బెయిలు

**పలమనేరు,నవంబరు 1 ప్రభాతవార్త:** పలమనేరు డిఎస్పీ ప్రభాకర్ వద్ద శుక్రవారం ఎంపి మిథున్ రెడ్డి షూరిటీ పత్రాలను సమర్పించి స్టేషన్ బెయిల్ పొందడం జరిగింది.ఈ మేరకు డిఎస్పీ మాట్లాడుతూ పుంగనూరులో జూలై 18న నమోదైన కేసులో ఎంపి మిథున్ రెడ్డితో పాటు మరి కొందరిపై కేసు నమోదు కావడం జరిగిందన్నారు.

దీనిపై వారు హైకోర్టులో దాఖలు చేసి పిటీషన్ పై కోర్టు ఆదేశాలను జారీచేయడం జరిగిందని దీంతో ఎంపి మిథున్ రెడ్డి షూరిటీ పత్రాలను సమర్పించి స్టేషన్ బెయిల్ పొందారని తెలిపారు.ఎంపి మిథున్ రెడ్డి పలమనేరు చేరుకోవడంతో నియోజకవర్గ వైకాపా నాయకులు గంటావూరు నుండి ఆయన వాహనాలతో పాటు ద్విచక్రవాహనాలతో డిఎస్పీ కార్యాలయం చేరుకున్నారు.డిఎస్పీని కలసిన అనంతరం స్థానిక నియోజకవర్గం లోని పరిస్థితులపై నాయకులతో సమీక్షించారు.

ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు చిత్తూరు జిల్లా జెడ్పీ చైర్మన్ వాసు, పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముందుకు కదలని కల్తీ నెయ్యి బాగోతం

## సిబిఐకి అప్పగించినా తేలని దర్యాప్తు



**తిరుమల,నవంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల స్వామి లడ్డూల తయారీలో కల్తీనెయ్యి వినియోగించారనే ఆరోపణలపై ఏకంగా సుప్రీం కోర్టు న్యాయస్థానం సిబిఐ అధికారులతోబాటు రాష్ట్రపోలీసు ఉన్నతాధికారులు, ఆహారభద్రత విభాగం అధికారిని దర్యాప్తుకు ఆదేశించి నెల రోజులు కావస్తున్నా అంతా గప్‌చుప్‌గా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. సుప్రీంకోర్టు ప్రత్యేక దర్యాప్తుబృందాన్ని నియమించి విచారణ వేగవంతం చేయాలని గతనెలలోనే ఉత్తర్వులు జారీచేసినా అప్పట్లో స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతుండటంతో టిటిడి అధికారులు కూడా బిజీ అయ్యారు. ఆ సమయంలో దర్యాప్తుకు అధికారులు రాలేదు. ఇప్పుడు మళ్ళీ కల్తీనెయ్యి కేసులో ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్నట్లు తయారైంది. శ్రీవేంకటేశ్వరస్వామి పవిత్రమైన లడ్డూల తయారీకి జంతువుల కొవ్వు,చేపనూనె,పలు రకాల శాఖాహారపదార్థాల నూనెలతో కలసిన "కల్తీనెయ్యి" ఉపయోగించారనే వివాదం చెలరేగిన విషయం విదితమే. అయితే కల్తీనెయ్యి కేసులో ఏం జరగబోతోందనే ఉత్కంఠ ప్రతి ఒక్కరిలోనూ నెలకొంది. స్వామివారి లడ్డూప్రసాదాలను పవిత్రంగా తయారుచేశామని, తామెలాంటి తప్పులు చేయలేదని గత పాలకమండలి పెద్దలు, గత టిటిడి అధికారులు ప్రమాణం చేసేస్థాయికి చేరింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న రాష్ట్రప్రభుత్వం, టిటిడి అధికారులు లడ్డూలకు జంతువుల కొవ్వు, ఇతరత్రా నూనెలు కలసిన కల్తీ నెయ్యి వినియోగించారనేది ల్యాబ్ రిపోర్టుల ఆధారాలతో వెల్లడించడం విశేషం. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగానే గాక ప్రపంచంలోని శ్రీవారి భక్తులు తిరుమల వివాదంపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రభుత్వం కూడా అంతే వేగంగా కల్తీనెయ్యితో లడ్డూల తయారీపై ఐజి స్థాయి అధికారితో "సిట్"ఏర్పాటుచేసి కొద్దిరోజులు విచారణ చేపట్టింది. అయితే ఆ తరువాత సుప్రీం కోర్టు న్యాయస్థానం ధర్మాసనం ఆదేశాలతో సిబిఐ చేతికి అప్పగించింది. గత మేనెల వరకు తిరుమలలో ,లడ్డూపోటులో ఏం జరిగిందనే కోణంలో విచారణ చేపట్టాలని భావిస్తున్నారు. అయితే ప్రస్తుత టిటిడి అధికారులు ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికల ఆధారంగా నెయ్యికల్తీ జరిగిందని, జంతువుల కొవ్వు కల్తీ చేశారనే పాపంలో నెయ్యి సరఫరాచేసి బ్లాక్‌లిస్టులో ఉన్న >>2



అట్లాంటాలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి నారా లోకేష్

# త్వరలోనే రెడ్‌బుక్ మూడో ఛాప్టర్

## అట్లాంటాలో ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించిన మంత్రి లోకేష్

**విజయవాడ నవంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** రెడ్‌బుక్ రెండు చాప్టర్లు పూర్తయ్యాయని ఏపీ మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేశ్ అన్నారు. అమెరికా పర్యటనలో భాగంగా అట్లాంటాలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ అభిమానులు హెలికాప్టర్ నుంచి పూలవర్షం కురిపించారు.ఈ కార్యక్రమంలో నారా లోకేష్ ఉద్వేగంతో మాట్లాడుతూ చట్టాన్ని ఉల్లంఘించిన వారికి కచ్చితంగా సినిమా చూపిస్తాం. సందేహం లేదు. త్వరలోనే రెడ్‌బుక్ మూడో చాప్టర్ కూడా తెరుస్తాం. యువగళం పాదయాత్రలో నన్ను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. రెడ్‌బుక్‌కు భడపడుతున్న జగన్ గుడ్‌బుక్ తీసుకొస్తానంటున్నారు. బుక్‌లో ఏమి రాయాననలో ఆయనకు అర్థం కావట్లేదు. గతంలో సోషల్‌మీడియాలో పోస్టు పెడితే కేసులు పెట్టి లుకౌట్ నోటీసులు ఇచ్చేవారు. నోటీసులకు భయపడకుండా ఎన్‌ఆర్‌ఐలు నిలబడ్డారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తాం. రాష్ట్రానికి పెట్టుబడులు కూడా తీసుకెళ్లాలి . సంక్షేమం అంటే ఏమిటో ఎన్టీఆర్ చూ పించారు. ప్రపంచంలో తెలుగువారు తలెత్తుకొని తిరిగే పరిస్థితి తీసుకొచ్చారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో ఎప్పుడూ ముందుంటాం. మీరు ఎన్‌ఆర్‌ఐలు కాదు. >>2

# కర్పూరం ఫ్యాక్టరీలో విషవాయువు!

## ఆరుగురు కార్మికులకు అస్వస్థత, ఇద్దరి పరిస్థితి ఆందోళనకరం

**అనంతపురం, నవంబరు 1 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా శింగనమల మండలం కొత్తపల్లిలో సప్తగిరి కర్పూరం ఫ్యాక్టరీలో శుక్రవారం ఓ ప్రమాదంలో విషవాయువు పీల్చడంతో ఆరుగురు కార్మికుల పరిస్థితి తీవ్రం కావడంతో వారిని హుటాహుటిన అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలియ వచ్చింది. తీవ్ర అస్వస్థతకు గురైన కార్మికుల్లో నాగేంద్ర ప్రసాద్(అనంతపురం), లక్ష్మీనారాయణ, ఓబులేసు(లోలూరు), హరినాథ్(బుక్కరాయసముద్రం), కృష్ణ (పామిడి) ఉన్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే.. అనంతపురం జిల్లాకేంద్ర సమీపంలోని వడియంపేట దగ్గర్లో కొత్తపల్లి గ్రామం వద్ద ఉన్న ఒక ప్రైవేట్ కర్పూరం ఫ్యాక్టరీలో శుక్రవారం సాయంత్రం ఘోర ఘటన చోటు చేసుకుంది. ఫ్యాక్టరీలో అవుట్ సంపును క్లీన్ చేస్తుండగా ఇద్దరు అస్వస్థతకు గురయ్యారు. వారిని కాపాడబోయి మరో నలుగురు కూడా అస్వస్థతకు గురయ్యారు. ప్రమాదకర వాయువుల కారణంగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో నలుగురు జాతీయ రహదారి పక్కనున్న ఒక కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రిలోచికిత్స పొందుతున్నట్లు తెలియవచ్చింది. అదే ఆసుపత్రిలో మరో ఒద్దరు ఐసియులో చికిత్స తీసుకుంటున్నారని సమాచారం. కర్పూరం ఫ్యాక్టరీలో ఒక కంటైనర్ లాంటి సంపులో కర్పూరం తయారు చేసిన తర్వాత సహజంగా కార్మికులు క్లీన్ చేస్తారు. ఆ విధంగా క్లీన్ చేసిన తర్వాత మ ళ్లీ కర్పూరం విడతల వారీగా తయారు చేస్తుంటారు. ఆ క్రమంలో సంపు మూత తీసి ఇద్దరు క ఆర్మికులు దిగి క్లీన్ చేసే సమయంలో అనుకోకుండా మూతపడడంతో సంపులో ఉన్న ఇద్దరు కార్మికులు విషవాయువు పీల్చి ఇబ్బందికి గురవుతున్నారని మరో నలుగురు కార్మికులు సంపులోకి దిగి వారిని రక్షించేందుకు గట్టిగా ఈ విధంగా 6 మంది విషవాయువు పీల్చి అస్వస్థతకు గురి కావడంతో ఆ కర్పూరం ఫ్యాక్టరీ యాజమాన్యం, సంబం ధిత ఉన్నతాధికారులు హుటాహుటిన అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసు పత్రిలో చికిత్స నిర్వహిస్తున్నారు. పూర్తి వివరాలు అందాల్సి ఉంది. రెండు దశాబ్దాలకుపైగా ఉన్న ఆ ప్రైవేట్ సంస్థ లాభాల్లో కొత్త భాగాన్ని అనం తపురం జిల్లాలో ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు సీఎం రిలీఫ్ ఫండ్‌కు రెగ్యులర్‌గా ఆయా సమయాల్లో జిల్లా కలెక్టర్లకు చెక్కులు ఇవ్వడంలో ముందు ఉంటూ వస్తోంది అని చెప్పవచ్చు.



# ఢిల్లీలో క్షీణించిన గాలి నాణ్యత

## దేశరాజధానిని కమ్మేసిన కాలుష్యపు పొగ


**న్యూఢిల్లీ, నవంబరు 1:** దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యపు పొగ కమ్మేసింది. బాణసంచాపై నిషేధం ఉన్నప్పటికీ దాన్ని కొంతమంది పట్టించుకోలేదు. దీపావళి పర్వదినాన్ని పురస్క రించుకుని ప్రజలు టపాసులు పేల్చారు. దీంతో తీవ్రమైన శబ్దకాలుష్యంతో పాటు >>2

# టిటిడిలో ఇకనైనా సంస్కరణలు?

## సామాన్యులకు తక్కువ వ్యవధిలో దర్శనం ఎప్పటికి?

## కొండపై చాంతాడంత క్యూలైన్లు తగ్గిస్తారా?

## కొత్తబోర్డుపై భక్తకోటి ఆశలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** 'ఏడుకొండలవాడా వేంకటరమణా గోవిందా..గోవింద..ఆపదమొక్కులవాడ అనాథరక్షకా గోవింద' నామస్మరణతో తిరుమలకు చేరుకునే సామాన్యభక్తులు చాంతాండంత క్యూలైన్ల దూరాన్ని తగ్గించే యోచన తిరుమల తిరుపతి దేవస్థానం నూతన పాలకమండలి ఆలోచన చేస్తుందా అనే చర్చ మొదలైంది. దశాబ్దాల కాలంగా 50వేలమంది భక్తులు తిరుమలకు చేరుకుంటే ఆలయం వెలుపల నాలుగైదు కిలోమీటర్లు క్యూలైన్లు భక్తులు బారులుతీరి గంటలతరబడి నిరీక్షణ తప్పడంలేదు. ఈ క్యూలైన్లను కుదించాలని గత దశాబ్ధకాలంగా భక్తులు విజ్ఞప్తి చేస్తున్నా టిటిడి ఉన్నతాధికారులుగానీ పాలకమండళ్ళు గానీ ఆ దిశగా దృష్టి సారించిన దాఖలాలు లేవు. 2014లో అప్పటి టిటిడి ఇఒ డాక్టర్ దొండపాటి సాంబశివరావు, తిరుమల జెఇఒ శ్రీనివాసరాజులు కొంతవరకు క్యూలైన్లను కుదించాలని మంచి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అయితే 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాల క్యూలైన్లనుండి ప్రక్షాళన మొదలుపెట్టారు. ఇందులో బాగంగానే ఆ అధికారుల హయాంలోనే తిరుమలలో సర్వదర్శనం,దివ్యదర్శనం క్యూషెడ్లు, ప్రత్యేక ప్రవేశ దర్శనాలు ప్రవేశషెడ్లు నిర్మించారు. ఇక్కడ నుండి కొంతదూరం ఆలయంలోనికి చేరుకునే వెసలుబాటు కలిగింది. అయితే సర్వదర్శనం భక్తుల సంఖ్య గణనీయంగా పెరగడంతో క్యూలైన్లు ఆలయం వెలుపల కూడా విస్తరించాయి. వారాంతంలోనూ, ప్రత్యేక పర్వదినాల్లోనూ తిరుమలకు అశేషంగా భక్తులు చేరుకుంటే సామాన్యభక్తుల కష్టాలు, కన్నీటి కథలు వినే వారే లేకపోయారు. ఇటీవల రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వామిభక్తుడిగా మంచి నిర్ణయాలు తీసుకునే దిశగా అడుగులేస్తున్నారు. ఈ దశలో టిటిడి ఇఒగా సీనియర్ అనుభవం ఉన్న ఐఎఎస్ అధికారి జె.శ్యామలరావును, అనుభవం ఉన్న మరో ఐఆర్ ఎస్ అధికారి చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరిని అదనపు ఇఒగా నియమించి టిటిడి పాలనను గాడిలో >>2

